అత్యాశతో మోసాలకు పాల్పడ్డ కానిస్టేబుల్ అరెస్ట్

- నకిలీ పత్రాలతో ఒకే ఇంటికి నాలుగు లోన్లు
- లోన్ల పేరుతో పలువురిని మోసం చేసిన కానిస్టేబుల్
- మోసపోయిన బాధితులు ఎవరైనా ఉన్నట్లయితే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలన్న ఎస్పీ

నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టిన జిల్లా పోలీసులు

వనపర్తి,ఆగస్టు5 ప్రభాతవార్త: అత్యాశతో తోటి ఉద్యోగులను మోసం చేసిన వ్యక్తి రిమాండ్‌కు తరలింపు. ఒకే ఇంటిపై అనేకమార్లు లోన్లు తీసుకుని పలువురిని మోసం చేసిన కానిస్టేబుల్ బండారి రాకేష్‌ను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. మంగళవారం వనపర్తి జిల్లా ఎస్పీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి తెలిపిన వివరాలు. గృహ రుణాలు పొందేందుకు నకిలీ ధ్రువపత్రాలు సమర్పించిన బండారు రాకేష్‌ను విచారించి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జనవరి 27.2025 నాడు పోలీస్ భద్రత కార్యాలయం హైదరాబాద్ అధికారి జి. కృష్ణమోహన్ చేసిన ఫిర్యాదు మేరకు విచారణ చేసి కానిస్టేబుల్ బండారు రాకేష్‌ను అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం బండారు రాకేష్ వనపర్తి జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించేవాడు.అధిక సంపాదనకు ఆశపడి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అధిక లాభాలు వస్తాయని తోటి ఉద్యో గులతో పాటు వ్యాపారస్తులను పలువురిని మోసం చేసినట్లు చెప్పారు.ఒకే ఇంటిపై నకిలీ ధ్రువపత్రాలతో పలు బ్యాంకులలో గృహ రుణాలు పొందుతూ అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. భద్రతా కార్యాలయం అధికారి మల్లికార్జున్ ఫిర్యాదు మేరకు విచారణ చేయగా వనపర్తిలో సుంకరి శేఖర్ పేరిట ఉన్న ఇంటిని రాకేష్ కొంటున్నట్లు రిజిస్ట్రేషన్ చేసి మూడు నకిలీ అగ్రిమెంట్లు తయారు చేసి వాటితో ఒకేసారి ఐఒబి బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు,ఎల్‌ఐసిలతోపాటు పోలీసు భద్రత కార్యాలయంలో మొత్తం రూ. 89 లక్షల 30000లు రుణం పొందారని తెలిపారు. అదేవిధంగా తమ స్నేహితుడైన శ్రీనివాసుఇంటిని సుంకరి శేఖర్ కొంటున్నట్లుగా అగ్రిమెంట్లు సృష్టించి రూ.97 లక్షల 59 వేలు, శివశంకర్ ఇంటిని స్వాతి కొంటున్నట్లుగా నకిలీపత్రాలు సృష్టించి రూ.75 లక్షలు రుణం పొందినట్లు గుర్తించామని వెల్లడించారు.ఒకే ఇంటిని పలువురు పేర్ల మీద అగ్రిమెంట్లు సృష్టిం చి ఒకేసారి పెద్ద ఎత్తున రుణాలు పొందడంలో సహకరించిన వారిని గుర్తిస్తామని విచారణ కొనసాగుతుందన్నట్లుగా అన్నారు. ఇప్పటివరకు మొత్తం రెండు కోట్ల 61 లక్షల 89 వేల రూపాయలు ఆయన చెప్పారు. బండారి రాకేష్ ఈ అక్రమాలు చేసేందుకు సహకరించిన పోతు హరీష్‌కుమార్, తాళ్లపల్లి మల్లేష్, సందీప్, సుంకరి శేఖర్, బుక్క కిషోర్ కుమార్‌లను జైలుకు పంపిస్తున్నట్లుగా తెలిపారు. బండారి రాకేష్ బాధితులు ఎవరైనా ఉన్నట్లయితే నేరుగా న్యాయ స్థానాన్ని సంప్రదించాలని సూచించారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, చిత్రంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పీసీ ఘోష్ కమిషన్ కాదు.. ఇది కాంగ్రెస్ కమిషన్

- కాళేశ్వరం 18 రకాల అనుమతులతో నిర్మాణం
- అద్భుతమైన ప్రాజెక్టు ప్రపంచమే ప్రశంసించింది..
- పథకాలు అమలు చేయడం చేతకాకే కేసీఆర్‌పై విమర్శలు
- కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధం
- ప్రతి గ్రామంలో చర్చించండి.. వస్తవాలను వివరించండి
- మీడియా సమావేశంలో మాజీ మంత్రి , మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు సి లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 5,ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పిసి కోచ్ కమిషన్ వి అన్ని తప్పుడు నివేదికలు అని ఇది పీసీ ఘోష్ కమిషన్ కాదు.. ఇది కాంగ్రెస్ కమిషన్ అని మాజీ మంత్రి, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు సి లక్ష్మారెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి వి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీష్‌రావు రూపొందించిన ప్రజెంటేషన్ కార్యకర్తల్లో నాయకులు మీడియా సమక్షంలో తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఇచ్చిన 42 హామీలను అమలు చేయడం చేతకాక కాంగ్రెస్ బురుదజల్లు ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఒక్క పతకం కూడా సక్రమంగా అమలు చేయడం చేతకాకే కేసీఆర్ మీద ఆరోపణలు ఆయనను బద్నాం చేస్తున్నారన్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఏదో డ్రామా చేసి బిఆర్ ఎస్ ను బద్నాం చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. 225 పిల్లర్లు ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అన్ని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని ప్రపంచంలోనే వివిధ దేశాల ఇరిగేషన్ అధికారులు సైతం ప్రశంసించారని గుర్తు చేశారు. కేవలం రోడ్డు పిల్లలు పుంగిపోతే వాటిని చేస్తే రెండు నెలల్లో పని ముగిసేదని రైతులకు అద్భుతంగా నీళ్లు అంతే అని తెలిపారు. కానీ రెండు పిల్లర్లు కావాలనే కేసీఆర్ ను బద్నాం చేస్తున్నారని ప్రాజెక్టు పూర్తి అవుతే కేసీఆర్ కు పేరు వస్తుందని భయపడి పనులు చేయడం లేదని తెలిపారు. ఒకరికి ప్రభుత్వంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ కోనేరు రావద్దనే మన ప్రాంతం బాగుపడద్దని ప్రాజెక్టులు కట్టలేదని నీళ్లు రానిచోట ప్రాజెక్టులు కట్టేందుకు శంకుస్థాపన చేశారు అని ఆరోపించారు. నీళ్లు తీసుకోవడానికి అవకాశం లేని చోట ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు స్థాపన చేశారు తప్ప పూర్తి చేసి నీళ్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేవన్నారు. కాళేశ్వరం మహా అద్భుతమైన ప్రాజెక్టు రూపకల్పన చేసిన పూర్తి చేయడం జరిగిందని ఈ ఘనత కేవలం కేసీఆర్ కే దక్కుతుందని స్పష్టం చేశారు. ఆరోహణము చేయడం బురదజల్లే ప్రయత్నం చేయడం తప్ప కాంగ్రెస్ పార్టీ యొక్క పథకం కూడా అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని ఎప్పుడూ వచ్చిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు గ్రామాల్లో ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

కెసిఆర్‌ను బదనాం చేయడమే కాంగ్రెస్ పని..

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ కోసం వెయ్యి కోట్ల మొబిలైజషన్ అడ్వాన్స్ ఇచ్చిండ్రు.. పని కాకముందే కాంట్రాక్టర్లకు ఇచ్చారు. 2007 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నది. తమ్మిడిహట్టి దగ్గర దమ్మిడి పని కూడా ఎందుకు చేయలేదనీ మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. వర్షాలు వస్తే నింపుకునేందుకు రిజర్వాయర్లను కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంచేయలేదని ఆరోపించారు. రైతులకు మేలు చేసేందుకు 18 రకాల అనుమతులతో, ఇప్పుడు రిజర్వాయర్లు , 19 సబ్ స్టేషన్లు, 203 కి.మీ సొరంగం.. 1534 కిమీ గ్రావిటీ..240 టీఎంసీల సామర్థం కలిగిన ప్రాజెక్ట్‌తో 20 లక్షల 33 వేళా 572 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించామని చెప్పారు.అంత పెద్ద ప్రాజెక్టులో రెండు పిల్లర్లు ఇబ్బంది అయిందని, ప్రభుత్వం పనులు చేపడితే రెండు నెలలు నీళ్లు ఇవ్వవచ్చు.. ప్రాజెక్ట్ కొట్టుకోపోతే -మిగతా4లో..

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఉత్సవాలకు డీజేల అనుమతి లేదు

- ఉత్తర్వులు జారీ చేసిన ఆర్డిఓ రామచందర్
- డీజేలను పెడితే సీజ్ చేసి కేసు నమోదు
- ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి : నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

మాట్లాడుతున్న ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు5 ప్రభాతవార్త: గణేష్ ఉత్సవాలు, ఇతర మత పరమైన పండగల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో డీజేలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఉత్సవ కమిటీ సభ్యులకు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం నారాయణపేట జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ (లా అండ్ ఆర్డర్)లోభాగంగా మతపరమైన పండుగలు ఊరేగింపుల సమయంలో డిజె సౌండ్ సిస్టమ్స్/పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ మరియు బాణసంచా వాడకం పెద్ద శబ్ద కాలుష్యం వచ్చే సిస్టంలను జిల్లా పరిధిలో నిషేధించబడిందని, భారతీయ నాగరికత సురక్ష సంహిత బిఎన్ఎస్ఎస్‌యు/ఎస్ 163 (గతంలో 144 సి ఆర్ పి సి) ప్రకారం ఆర్డిఓ రామచందర్ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం రోజు నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు, హిందూ మత పెద్దలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి జిల్లా ఎస్పీ శ్యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో అధిక శబ్దం వచ్చే డీజే సౌండ్ సిస్టంల వల్ల పెద్దవారికి ముఖ్యంగా వృద్ధులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులు, పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, చిన్న పిల్లలకు, ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి హానికరం కావడంతోపాటు శబ్ద కాలుష్య చట్టాల ఉల్లంఘన మరియు సంప్రదాయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడానికి నారాయణపేట జిల్లాలో డీజే లను నిషేధిస్తున్నట్టు తెలిపారు. రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా మరియు ఇతర మతపరమైన పండుగలకు డీజేలకు అనుమతి లేదని ముందస్తు డీజేలను ఎవరు బుక్ చేసుకోరాదని, ఒక వేళ డీజే లను ఎవరైనా పెడితే సీజ్ చేసి మండపం యొక్క ఆర్గనైజర్స్ పై కేసు నమోదు చేసి, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ గారు హెచ్చరించారు. డిజెల నిషేధానికి సంబంధించిన ఆర్డిఓ ఆర్డర్ కాపీలను ఉత్సవ కమిటీ సభ్యులకు అందించడం జరిగింది అని ఉత్సవాలలో డీజేలకు బదులుగా చిన్న సౌండ్ బాక్సులను, షేర్ బ్యాండ్, సన్నాయి, కోలాటం, చెక్కభజన మొదలైన నృత్య ప్రదర్శనలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని ఎస్పీ గారు సూచించారు. పండుగలను సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే విధంగా జిల్లా ప్రజలు ఉత్సవల కమిటీ ఆర్గనైజర్స్ యువతకు దిశ నిర్దేశం చేయాలని అలాగే జిల్లా పోలీస్ శాఖకు సహకరించాలని, రాష్ట్రంలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ కోరారు. అనంతరం ఉత్సవాల ఆర్గనైజర్స్ యొక్క సలహాలు సూచనలు స్వీకరించి వాటిని అమలు చేస్తామని జిల్లాలో గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించడానికి అందరూ సహకరించాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హాక్, డిఎస్పి నల్లపు లింగయ్య, సీఐలు శివ శంకర్, సైదులు, ఎస్ఐలు, రఘువీర్ యాదవ్, గందే చంద్రకాంత్, నందు నమజీ, కన్న శివకుమార్, మురళి బట్టడ్, రఘురామయ్య గౌడ్, చెన్నరెడ్డి, ప్రవీణ్, శ్రవణ్, నారాయణపేట మరికల్ సర్కిల్ పరిధిలోని ఆర్గనైజర్స్ పాల్గొనడం జరిగింది.

కరిగెట చేస్తుండగా ట్రాక్టర్ బోల్తా..

- డ్రైవర్ మృతి
- జడ్చర్ల మండలం చర్లపల్లిలో ఘటన..

మృతి చెందిన మల్లేష్

జడ్చర్ల, ఆగస్టు5 ప్రభాతవార్త: ఓ రైతు వ్యవసాయ పొలంలో కార్గేట్ ట్రాక్టర్‌తో దున్నుతుండగా ప్రమాదవ శాత్తు ఒక్కసారిగా ట్రాక్టర్ బోల్తా పడడంతో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మంగళవారం సాయంత్రం జడ్చర్ల మండల పరిధిలోని చర్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నసూర్లాబాద్ గ్రామానికి చెందిన ఎరుకలి మల్లేష్ (40) అదే గ్రామానికి చెందిన గణేష్ గౌడ్ కు చెందిన ట్రాక్టర్ పై డ్రైవర్గా విధులు నిర్వహిస్తు తన కుటుంబాన్ని పోషించుకునేవాడు ఈ క్రమంలోనే పక్కనే ఉన్న చర్లపల్లి గ్రామంలో రైతుకు చెందిన వ్యవసాయ పొలంలో కార్గేట్ దున్నుతుండగా ఒక్కసారిగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ వెనకాలకి తిరగబడడంతో డ్రైవర్ మల్లేష్ మెడ భాగం మొత్తం స్టీరింగ్‌లో ఇరుక్కుపోయి బురదలో కురుకుపోయాడు.దీంతో ప్రమాదంలో నుండి బయటపడే అవకాశం లేకుండా పోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనను గమనించిన చుట్టుపక్కల -మిగతా4లో..

ప్రసవాల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

వనపర్తి, ఆగస్టు 5 ప్రభాతవార్త: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని మౌలిక సదుపాయాలతో పాటు తగిన వైద్య సిబ్బంది ఉన్నందున ప్రసవాల సంఖ్య పెంచే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సురక్షితమైన ప్రసవాలు చేస్తారన్న విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించి నమ్మకాన్ని పొందాలని సూచించారు.మంగళవారం కలెక్టర్ పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ సందర్శించారు. ఆసుపత్రిలో గర్భిణుల ఈ.డి.డి. రిజిస్టరు, ప్రసవాల నమోదు రిజిస్టరు, రక్త పరీక్షల రిజిస్టరును పరిశీలించారు. గత నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్ని ప్రసవాలు జరిగాయి, ప్రైవేట్ ఆసుపత్రులలో ఎన్ని జరిగాయి అనే వివరాలు రిజిస్టరులో తనిఖీ చేశారు. జులై నెలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేవలం ఒకేఒక డెలివరీ జరిగినట్లు తెలుసుకున్నకలెక్టర్ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న వసతులు, సిబ్బంది పై మహిళలకు అవగాహన కల్పించి వారి నమ్మకాన్ని పొందాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చి రోగుల ఒపి రిజిస్టరు ను పరిశీలించారు. జ్వరం, దగ్గు, ఒళ్ళు నొప్పులతో వచ్చే రోగులకు రక్త పరీక్షలు తప్పకుండా నిర్వహించాలని సూచించారు. మండలంలో నమోదు అయిన డెంగ్యూ, మలేరియా కేసులపై ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని, నిలువ నీరు ఉంచకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడైనా డెంగ్యూ కేసులు నమోదు అయితే వెంటనే సోర్స్ గుర్తించి తొలగించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రికి జ్వరము, జలుబు, ఒళ్ళనొప్పులతో వచ్చే రోగులందరికీ రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఎవరికైన ర్యాట్ పరీక్షలో పాజిటివ్ వస్తె వెంటనే ఎలిజా పరీక్ష చేసేందుకు టి హబ్‌కు పంపించాలని ఆదేశించారు.కుక్క కాటు, పాము కాటు కు సంబంధించిన మందులు నిల్వలు పెట్టుకోవాలని సూచించారు. ఎరువుల నిల్వ, ధర వివరాలను దుకాణం బయట సూచిక బోర్డు పై రాసి పెట్టాలి ఏ రకమైన ఎరువులు ఎంత మోతాదులో నిల్వలుఉన్నాయి, వాటి ధర వివరాలను దుకాణం బయట సూచిక బోర్డుపై ఎప్పటికప్పుడు రాసి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం పెద్దమందడి మండలంలోని హాకా ఫార్మర్స్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. దుకాణంలో ఏ రకం ఎరువులు ఉన్నాయి? ఎంత నిల్వలు ఉన్నాయి, బోర్డు పై రాసిన నిల్వలు ఆన్లైన్ లో నిక్షిప్తం అయిన నిల్వలను పరిశీలించారు. సూచిక బోర్డు పై నికర నిల్వలు రాసి పెట్టాలని, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని దుకాణం యజమానిని ప్రశ్నించారు. మండలములో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు అడిగి తెలుసున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా శ్రీనివాసులు, పెద్దమందడి తహసీల్దార్ సరస్వతి, ప్రోగ్రాం ఆఫీసర్ డా.మంజుల, మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది ఉన్నారు.

చిన్నారులకు సరైన సమయానికి పౌష్టికాహారం అందించాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

అంగన్వాడీ కేంద్రంలో పిల్లల బరువు, ఎత్తు పరిశీలిస్తున్న కలెక్టర్

గద్వాల టౌన్, ఆగస్టు5, ప్రభాతవార్త: అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు సరైన సమయంలో పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.మంగళవారం గద్వాల్ పట్టణం లోని గంజిపేట అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ అంగన్వాడీ సెంటర్‌లో ఉన్న పిల్లలు, తల్లులు, బాలింతలకు అందుతున్న అంగన్వాడీ సేవల గురించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. పిల్లలను ఆంగ్ల అక్షరాభ్యాసం చేయించి,వారు సరైన సమాధానాలు చెప్పడాన్ని ప్రశంసిస్తూ,ఇలా ప్రతి ఒక్కరు చెప్పగలగాలన్నదే లక్ష్యంగా పనిచేయాలన్నారు. బాలలకు మంచి విద్యాను అందించి వారి పునాదులు మరింత బలోపేతం చేయాలని అన్నారు. కేంద్రంలో చిన్నారుల బరువు,ఎత్తులను పరిశీలించి, తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సాధించాలని సూచించారు. పోషన్ ట్రాకర్,ఎన్‌హెచ్‌టీఎస్‌యాప్‌లలో సమాచారం ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. గర్భిణీల ఆరోగ్యంపై పర్యవేక్షణ కొనసాగిస్తూ, వారికి అవసరమైన పోషకాహారంపై అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్ర మంలో అంగన్‌వాడి టీచర్లు రజియా,లక్ష్మి, నర్సింహ పాల్గొన్నారు.

ప్రభుత్వ రాయితీలు సద్వినియోగం చేసుకోవాలి

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

తాటికొండ ఆయిల్‌ఫాం తోటను సందర్శించిన జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి

భూత్పూర్,ఆగస్టు 5,ప్రభాతవార్త: ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను అబ్ధిదారులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి అన్నారు.మంగళవారం మధ్యాహ్నం భూత్పూర్ మండలంతాటికొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయిల్‌ఫాం తోటల్ని కలెక్టర్ విజయేంద్రబోయి సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్‌ఫాం తోటల పంపకానికి ఎకరాకు రు.50వేలు నాలుగేళ్లకుగాను రాయితీ ఇస్తున్నదని కలెక్టర్ వివరించారు .మొక్కల ఖరీదుపై రు.11వేలు,డ్రిప్ కోసం రు.21వేలు,మొయింటనెన్స్ కోసం రు,16,800లు అందిస్తున్నదని పేర్కొన్నారు.తాటికొండలో నాలుగున్నర ఎకరాలలో ఆయిల్‌ఫాం తోటలను సాగుచేస్తున్న మహిళా రైతు మంజులను తోటలపై వస్తున్న ఆదాయాన్ని గూర్చి కలెక్టర్ విజయేంద్రబోయి అడిగి తెల్సుకున్నారు.ఇప్పటివరకు 29మెట్రిక్ టన్నుల తాజా ఆయిల్‌ఫాం గెలలను కోసి ఆయిల్ కంపెనీకి విక్రయించడం ద్వారా తనకు రు.4లక్షల 32వేల ఆదాయం వచ్చిందని కలెక్టర్‌కు వివరించగా,మహిళా రైతు మంజులను కలెక్టర్ అభినందించారు.మండలంలోని హస్నాపూర్ గ్రామానికి చెందిన శేఖర్‌రెడ్డి,నరసింహారెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి అనే ముగ్గురు రైతులు తాటికొండ ఆయిల్‌ఫాం తోటను సందర్శించగా వారితో కలెక్టర్ కొంతసేపు ముచ్చటించారు.ఎగ్గని నర్సింహులు 25ఎకరాలు,కొత్తమొల్గర2.25ఎకరాలలో సాగుచేస్తున్న చింతకాయల రాములు ఆయిల్‌ఫాం తోటల్ని కలెక్టర్ సందర్శించారు.తోటలో మొక్కల మధ్యలో మొదటి నాలుగు సంవత్సరాలు అంతర పంటలు వేయాలని సూచించారు.1మహబూబ్‌నగర్ జిల్లాలో 4298 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్‌ఫాం తోటలు సాగులో ఉన్నట్లు కలెక్టర్ చెప్పారు. -మిగతా4లో..

అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్
- ఆక్రమణకు గురవుతున్న కాలేజీ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆదేశం

నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 5 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. టి.జి. ఎంఎస్ఐడిసీ ప్రాజెక్టు పరిధిలో రూ.26 కోట్ల వ్యయంతో నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వ మెడికల్ కళాశాల/జిల్లా ఆస్పత్రి పక్కన కొనసా గుతున్న నర్సింగ్ కాలేజ్, రూ.40 కోట్ల నిధులతో చేపట్టనున్నఎంసీహెచ్ (మెటర్నిటీచైల్డ్ హెల్త్) సెంటర్ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ముందుగానర్సింగ్ కాలేజ్ నిర్మాణ పనులను చూసిన కలెక్టర్ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. నర్సింగ్ కాలేజ్ భవనంతో పాటు చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేయాలన్నారు. అయితే కాలేజ్ కి అటు వైపు కొంత స్థలం ఆక్రమణకు గురవుతుందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకు రావడంతో స్పందించిన కలెక్టర్ వెంటనే సర్వే చేయించి కాలేజ్ కి కేటాయిం చిన స్థలాన్ని పూర్తి స్థాయిలో స్వాధీనం చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ అమరేంద్రకృష్ణను ఆదేశించారు. అనంతరం పక్కనే ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లిన కలెక్టర్ ను మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.సంతోష్ కుమార్, మిగతా ప్రొఫెసర్లు, వైద్యులు ఆస్పత్రికి తాగునీటి వసతి, ప్రధాన రహదారి నుంచి ఆస్పత్రి వరకు వీధి దీపాలు అవసరమని కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పలకరిస్తానని ఆమె తెలిపారు. ఆస్పత్రి ఆవరణలోకి వచ్చిన ఆర్టీసీ బస్ ను చూసిన కలెక్టర్ అక్కడే ఉన్న ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్యతో మాట్లాడి ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ప్రధాన రహదారీ నుంచి ఆసుపత్రి ఆవరణలోకి బస్సులను నడిపించాలని సూచించారు. తర్వాత ఆస్పత్రి వెనక భాగంలో ఎంసీహెచ్ సెంటర్‌నిర్మాణ పనుల ప్రారంభానికి చేస్తున్న లెవలింగ్ పనులను పరిశీలించారు. చివర గా సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రం పక్కన దాదాపు పూర్తి కావస్తున్న హ్యాండ్‌లామ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. రూ.8.50 కోట్ల తో చేపట్టిన హ్యాండ్‌లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్‌లో ఇంకా మిగిలిపోయినడోర్స్ , కిటికీలు,ఇతర ఎలక్ట్రికల్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే సెంటర్ చుట్టూ ప్రహరీ నిర్మాణం, సీసీ రహదారి నిర్మాణం, టాయిలెట్‌బ్లాక్ పనులకోసం అదనంగా రూ.4కోట్లుమంజూరు అయ్యాయని, ఆయా నిర్మాణ పనులను తొందరగా ప్రారంభించి పూర్తి చేసి హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్‌ను ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ టీజీ ఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు.సెంటర్ ఆవరణలో నిరుపయోగంగా ఉన్న వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రానికి చెందిన మూడు మరుగు దొడ్లకు మరమ్మతులు చేయించాలని అధికారులకు తెలిపారు. ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, టీజీ ఎంఎస్ఐడీసీ ఈఈ వేణుగోపాల్, డీఈ కృష్ణ మూర్తి, తహసిల్దార్ అమరేందర్ కృష్ణ, ఏఈ సాయి మురారి పాల్గొన్నారు.

చెల్లెలు గోల్డ్..అన్న సిల్వర్

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీల్లో సత్తా చాటిన అన్న చెల్లెలు
డిస్కస్ త్రో లో 30.6 మీటర్ విసిరి రికార్డ్ సృష్టించిన పౌర్ణమి

అథ్లెటిక్ పోటీల్లో పతకాలు సాధించిన అన్నా చెల్లెలు

జడ్చర్ల, ఆగస్టు5 ప్రభాతవార్త: హనుమ కొండలోని జవహర్లాల్ నెహ్రూ స్ట

బిజెపికి మద్దతుగా గ్రామీణ ప్రజలు

◆ స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటేపల్లి పురుషోత్తంరెడ్డి

వనపర్తి రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త: బిజెపి పార్టీకి మద్దతుగా నిలబడడానికి గ్రామీణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి అన్నారు. మంగళవారం నాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఆదేశం మేరకు మహాసంపర్క్ అభియాన్ ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని పెద్దగూడెం గ్రామంలో మండల కోశాధికారి కొట్ర రాజేష్ ఆధ్వర్యంలో మండలఅధ్యక్షుడు వెంకటేష్ అధ్యక్షతననిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటెపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని, పలు రంగాల్లో అమలు చేస్తున్న పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచాయని ముఖ్యంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా పక్కా ఇళ్ల నిర్మాణం, ఉజ్వల యోజన ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు, స్వచ్ఛ భారత్ మిషన్, ముద్రా రుణాలు, గ్రామీణ రహదారుల అభివృద్ధి, సహకార శాఖ ద్వారా చేనేత మత్స్య పరిశ్రమ,పాడి పరిశ్రమ, సింగిల్ విండో సంస్థలను బలోపేతం చేస్తూ ప్రస్తుతం కొనసాగిస్తున్న రుణాల శాతాన్ని అనేక రెట్లు పెంచుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామీణ భారత అభివృద్ధికై యుద్ధ ప్రాతిపదికన పాటు పడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేశారని,18 నెలలైనా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర నుంచిరావాల్సిన రూ.2300 కోట్ల నిధులు ఆగిపోయాయని రాష్ట్ర ప్రజలు కాంగ్రెసును గెలిపించి గోసపడుతున్నారని కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బిజెపి పార్టీకి మద్దతుగా నిలబడడానికి గ్రామీణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అందరు సమిష్టిగా కృషి చేస్తే ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందని ధీమావ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికల మండల ప్రబారి బండారు కుమారస్వామి, మండల అధ్యక్షుడు వెంకటేష్, మండల కోశాధికారి కొట్ర రాజేష్, శక్తి కేంద్ర ఇన్చార్జి నాగరాజు, బూత్ కమిటీఅధ్యక్షులు కేశవులు,బాలకృష్ణ,కార్తీక్,గణేష్, గ్రామపార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఏవోకు పిడిఎస్‌యు, పివైఎల్ నాయకుల వినతి

నారాయణపేట టౌన్, ఆగస్టు5 ప్రభాతవార్త: ధన్వాడ మండలం లోని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, పిటిలపై సస్పెన్షన్ ఎత్తివేసి, వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ మంగళవారం పిడిఎస్‌యు, పివైఎల్ నాయకులు సాయికుమార్, బి.కృష్ణ లు కలెక్టరేట్ ఏవో జయసుధ, జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ గోవిందరాజులు కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధన్వాడ మండలంలోని కేజీబీవీ బాలికల వసతిగృహము లో వాటర్ సమస్య ఉండడంతో విద్యార్థులు రోడ్డుపై రాస్తారోకో చేశారన్నారు. ఈ సమస్య మోడల్ స్కూల్ కి సంబంధమే లేదన్నారు. అట్లాంటిది వారిపై క్రమశిక్షణ రాయిత్యం కింద ఎట్లా సస్పెండ్ చేస్తారన్నారు. సమస్య బాలికల హాస్టల్స్ సంబంధించినది.సమస్య ఉన్నది నిజం విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నది నిజం.ఈ విషయంతెలిసి కూడా పైఅధికారులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుండా,క్రమశిక్షణ రాయిత్యం కింద మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమై ఆస్రా , పిటి తులసి దాస్‌లను సస్పెండ్ చేయడం సరైనది కాదు వెంటనే వారిపై సస్పెన్షన్ ఎత్తివేసి, వాళ్లను వీధులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.వినతి పత్రం అందించిన వారిలోపిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్,జిల్లాసహాయ కార్యదర్శి వెంకటేష్,జిల్లాకోశాధికారి మహేష్,జిల్లా నాయకులు సురేష్, మహిపాల్ తదితరులు ఉన్నారు.

అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

ఆత్మకూర్ ఆగస్టు5, ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో ప్రస్తుత వర్షాకాలం సీజన్‌కు సంబంధించి అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసు కుంటున్నామని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ చెక్కి శశిధర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు పట్టణంలోని ఏడవ వార్డులో వార్డు ప్రజలకు తడి చెత్త పొడి చెత్త , అంటువ్యాధులు ప్రబలించే విషయంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలంలో నిలువనీటిని ఉంచకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రస్తుతం డెంగీ వ్యాధి రాష్ట్రవ్యాప్తంగా ప్రభలుతున్న నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకొని ప్రజలను అంటురోగాల బారిన పడకుండా మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు చేపడుతున్న చర్యలకు వార్డు ప్రజలు సంపూర్ణ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఏడవ వార్డులోని మురుగు కాలువలను శుభ్రం చేస్తూ రహదారులకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగింప చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటుగా సిబ్బంది వివిధ శాఖలకు చెందిన అధికారులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాడెద్దు మృతి

దామరగిద్ద, ఆగస్టు 5 ప్రభాతవార్త : దామరగిద్ద మండల పరిధిలోని లోకుర్తి గ్రామంలోని మాల ప్రశాంత్ అనే యువరైతుకు చెందిన వ్యవసాయ కాడెద్దు మృతి చెందింది. రోజులాగే సోమవారం రాత్రి సమయంలో పశువుల కోసం వేసుకున్న తీన్ల షెడ్డులో కట్టేసి రావడం జరిగింది. మంగళవారం ఉదయం వెళ్లి చూసేసరికి ఎద్దు కడుపు ఉబ్బి నోటిలో నుండి రక్తప్పురుగు వచ్చి చనిపోయింది. దీన్ని చూసిన యువ రైతు ప్రశాంత్ గుండెలు బాదేలా విలపించారు. ఈ ఎద్దు ధర రూ.70వేల వరకు ఉంటుందని చుట్టు పక్కల రైతులు తెలిపారు. ప్రభుత్వం చొరవ తీసుకొని యువ రైతు ప్రశాంతకు ఆర్థిక సహాయం అందించి తన వ్యవసాయాన్ని యధావిధిగా కొనసాగేలా సహాయం చేయగలరని ప్రశాంత్ తల్లి తిప్పమ్మ వేడుకుంటున్నారు.

సరోగసి చట్టం 2021 నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

● ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జయ

నారాయణపేట టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త: సరోగసి చట్టం 2021 నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జయ, జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో శైలజకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయ మాట్లాడుతూ అద్దె గర్భం ఆదాయాన్ని పెంచి పోషిస్తున్న సృష్టి ఫర్టిలిటీ హాస్పిటల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి అన్నారు. ఈ చట్టానికి విరుద్ధంగా శిశువు విక్రయాలకు పాల్పడుతున్న హైదరాబాద్ సిటీ కేంద్రంలో ఉన్న సృష్టి ఫర్టిలిటీ ఆసుపత్రిలో డాక్టర్‌గా పనిచేస్తున్న నమ్రత కేసులో రోజురోజుకు కొత్త వెలుగు చూస్తున్నమన్నారు. ఈ ఆసుపత్రులలో అన్ని రకాల సంతాన సఫల్యం కోసం అన్ని రకాల టెస్టులు ఉచితంగా చేస్తామని ప్రజలను నమ్మించి లక్షలలో డబ్బులు కాజేస్తున్నారని ప్రభుత్వం జిల్లాలలో సరోగసి నిర్వహిస్తున్న ఆసుపత్రుల పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలపై ప్రత్యేకమైన దృష్టి వైద్యఅధికారులు పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా కోశాధికారి మహాదేవి, జిల్లా కమిటీ సభ్యులు సావిత్రమ్మ, మంజుల, సునీత, శంకరమ్మ, దస్తమ్మ జిల్లాఉపాధ్యక్షులు బి.నరసింహ,జిల్లా సహా కార్యదర్శి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పలు అంశాలపై చర్చించిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

మద్దూర్, ఆగస్టు 5 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణ కేంద్రంలో మంగళవారం రోజు నారాయణపేట డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సుదీష్ణ ఆశ వర్కర్ల తోని సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ బకాయిలు 100 ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ ఎంసిహెచ్ పోర్టల్‌లో ఈ డీడీలు,తల్లిపాల వారోత్సవాలు తదితర అంశాలపై ఆశ వర్కర్లతో చర్చించారు. ఈ కార్యక్రమంలో డా.శ్రీలత, ఏఎన్ఎంలు సూపర్‌వైజర్లు, అసిస్టెంట్ ప్రైమ్ రాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పీఆర్‌టీయూ టీఎస్ ప్రధాన ఎజెండా

-పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి

భూత్పూర్,ఆగస్టు 5,ప్రభాతవార్త: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పీఆర్‌టీయూ టీఎస్ ప్రధాన ఎజెండా అని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి అన్నారు.మంగళవారం భూత్పూర్ మండలంలోని తాటికొండ,పోతులమడుగు,అన్నాసాగర్,తాటిపర్తి,కరివెన తదితర పాఠశాలల్లో జరిగినయూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో యూనియన్ జిల్లా నాయకులు, మండల యూనియన్ నాయకులు పాల్గొని విరివిగా సభ్యత్వాలు చేయించారు.ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ పీఆర్‌టీయూ టీఎస్ ప్రాతినిత్యం మేరకు పదోన్నతులతో కూడిన బదిలీల ప్రక్రియజరుగుతోందని,ఉద్యోగుల బకాయిల విడుదల కోసం యూనియన్ పోరాడుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు బుచ్చారెడ్డి,మండల శాఖ అధ్యక్షుడు సత్తూర్ బాల్‌రాజ్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి కృష్ణ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సురేష్‌రెడ్డి,సాయిరాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందించిన ఆస్పత్రి సిబ్బంది

నారాయణ పేట, ఆగస్టు 5 ప్రభాతవార్త : నారాయణపేట మండల పరిధిలోని కోటకొండ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వీపర్‌గా పని చేస్తున్న చిట్టెమ్మ భర్త అకాల మరణంతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రహించిన కోటకొండ ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది డా. ప్రతిభా భారతి, డా. చందన తోటి సిబ్బంది తమకు తోచిన సహాయాన్ని రూ.15 వేలు అందించి మీకు అండగా ఉంటామని భరోసాని కల్పించారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వీపర్‌గా పని చేస్తూ ఇంటి కుటుంబ సభ్యురాలుగా కలిసిపోయిందని చిట్టెమ్మ భర్త నర్సింలు అనారోగ్యంతో అకాల మరణంతో ఇబ్బంది పడుతుంటే తమకు తోచినంత సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. చిట్టెమ్మ అంటే తమ కుటుంబ సభ్యురాలిగా భావిస్తున్నామని అన్నారు. సూపర్‌వైజర్స్,ఫార్మసిస్ట్, లాబ్ టెక్నీషియన్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రగతి నిర్మాణ పనులను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్

◆ ఆసుపత్రి నిర్మాణ పనులలో వేగం పెంచండి

◆ నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

మక్తల్ టౌన్, ఆగస్టు5 ప్రభాతవార్త: మక్తల్ నియోజకవర్గంలో కొనసాగుతున్న ప్రగతి నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పర్యవేక్షించారు. మక్తల్ సమీపంలో 916/2, 917/2 సర్వే నంబర్‌లోని పదెకరాల ప్రభుత్వ స్థలంలో రూ.34 కోట్ల వ్యయంతో చేపట్టిన 150 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. నిర్మాణ పనులు పిల్లర్ల దశలోనేఉన్నాయని,పనుల్లో వేగంపెంచాలని ఆమె సూచించారు. మైల్డ్ స్టోన్ ప్రకారం నిర్మాణ పనులు త్వరగా జరగాలని ఆదేశించారు. ఆస్పత్రి భవన నిర్మాణ నమూనా ప్లాన్‌ను ఆమె పరిశీలించారు.అనంతరం కృష్ణా మండల కేంద్రంలో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలంలో రూ.156 లక్షల నిధులతో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను సైతం కలెక్టర్ పరిశీలించారు. ప్లాస్టరింగ్ దశలో ఉన్న పిహెచ్‌సీ భవనం లోపల కొనసాగుతున్న మెడికల్ ఆఫీసర్ గది, స్టాఫ్ రూమ్, ఫార్మసీ, ఇమ్యూనైజేషన్ గదులను చూశారు. నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయని సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రశ్నించగా మరో మూడు నెలల్లో నిర్మాణ పనులు పూర్తవుతాయని వారు తెలిపారు. పిహెచ్ సీ చుట్టూ ప్రహరీ నిర్మాణం ప్రతిపాదనల్లో ఉందా లేదా? అడిగి తెలుసుకున్నారు. జింకల పార్కు ఏర్పాటు కోసం మూడ్ మల్ శివారులో ప్రభుత్వ స్థలాన్ని అటవీ శాఖ అధికారులకు అప్పగించారా ?లేదా ? అని రెవెన్యూ అధికారులను అడిగిన కలెక్టర్ వెంటనే అప్పగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, టీజీఎంఎస్ఐడీసీ ఈ ఈ వేణుగోపాల్, డీ.ఈ. కృష్ణ మూర్తి, ఏ.ఈ. సాయి మురారి, మక్తల్, కృష్ణా తహసిలార్లు సతీష్ కుమార్, శ్రీనివాస్, ఎంపీడీఓ రమేష్ కుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

యూరియా సరఫరా చేయాలి

● రైతు సంక్షేమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం ● ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు5, ప్రభాతవార్త: ఎలాంటి ప్రణాళిక లేకపోవడంతో బయటినుండి దిగుమతి కావాల్సినటువంటి యూరియా అందకపోవటం వలన కొరత ఏర్పడిందని, మార్కెట్లో విత్తనాల కొరత, కల్తీ విత్తనాల సమస్య నెలకొన్నదని సరిపడా యూరియా విత్తనాలు సరఫరా చేయాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తలుగా గుమ్మడి నర్సయ్య హాజరై మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పునాసు విత్తనాలు వేసుకోవడం అనేది ముగిసిందని, రైతులు భూములను సన్నద్ధం చేసుకుంటున్నారని, ఈ సందర్భంగా ఎరువులు డీఏపీ, యూరియా రైతులకు అవసరమవుతున్నాయని,యూరియా కొరత తీవ్రంగా ఉందని, కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా భావించి ఆయా రాష్ట్రాలకు అవసరాలరీత్యా అవసరమైనంత యూరియాను సరఫరా చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రారంభించిన ప్రాజెక్టులు పడకేసాయని, మహబూబ్ నగర్ జిల్లాలో చేపట్టిన పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఇప్పటికీ భూములు కోల్పోయినరైతులకు ఇవ్వాల్సిన పరిహారాన్ని చెల్లింపులో జరుగుతున్న జాప్యం అంతా ఇంత కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ రూ.42 వేల కోట్ల చేయవలసి ఉండగా కేవలం రూ.21 వేల కోట్ల వరకు మాత్రమే చేసిందన్నారు. రైతు భరోసా కూడా ఒకటి కోత విధించారన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగం యొక్కవత్తిడి ఫలితంగా రద్దు చేసిన మూడు నల్ల చట్టాల స్థానంలో " జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం "పేరిట కొత్త చట్టాన్ని అమలు చేయుటకు పూనుకుంటున్నారని, వ్యవసాయ మోటార్లకు మీటర్లనుబిగించి బిల్లులువసూలు చేసే పద్ధతికి శ్రీకారం చుట్టిందని, పంటల బీమాను, ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడిన పరిహారాన్ని చెల్లించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని, వీటికి వ్యతిరేకంగా రైతాంగం ఉద్యమించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. కార్యక్రమంలో యం.కృష్ణ అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంచందర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ది. వెంకటేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పెద్దింటి రామకృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,సాంబశివుడు జిల్లా ప్రధాన కార్యదర్శి, మన్యం జిల్లా అధ్యక్షుడు, సీతారాం, జిల్లా ప్రధాన కార్యదర్శి, బాలస్వామి, బాలు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గుమ్మడి నర్సయ్య

బాలల సంక్షేమం కోసం యూనిసెఫ్ బృందం చేసిన సూచనలను పాటించాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

గద్వాల టౌన్ ఆగస్టు5, ప్రభాతవార్త: బాలల సంక్షేమం కోసం యూనిసెఫ్ బృందం చేసిన సూచనలను పాటిస్తూ వాటిని మెరుగు పరచేందుకు సమగ్ర చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సూపర్వైజ్డ్ సప్లిమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం అమలుపై యూనిసెఫ్ బృందం, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిసెఫ్ బృందం గద్వాల్ మెడికల్ కాలేజ్ సమీపంలోని మెడిసిన్ స్టోర్‌ను, గట్టు మండలంలోనిఅంగన్‌వాడీ కేంద్రం, ప్రైమరీ సబ్ సెంటర్‌ను సందర్శించి, ఔషధల సరఫరా,పోషకాహార పంపిణీ, వైద్య సేవల అమలును పరిశీలించారు. బృందం తమ పరిశీలనలో భాగంగా కొన్ని అంశాలను కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,యూనిసెఫ్ బృందం చేసిన సూచనలను పాటించి, వాటి ఆధారంగా జిల్లా స్థాయిలో అందించే సేవల నాణ్యతను మెరుగుపరిచే దిశగా సమగ్ర చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాలో పోషక ఆహార సేవలు పొందడంలో విఫలమైన లేదా స్పందించని చిన్నారులు, ఎదుగుదల లోపాలను గుర్తించి తగిన చర్యలు తీసుకుని, వారిని ఆరోగ్యంగా తయారుచేసే దిశగా పూర్తి కృషి చేస్తామని తెలిపారు.యూనిసెఫ్ సూచనల మేరకు, సూపర్వైజ్డ్ సప్లిమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం ద్వారా పిల్లలకు అందుతున్న బాలమృతం ప్లస్, వైద్య సహాయం, పోషణ,ఆరోగ్య విద్యలాంటివి మరింత సమర్థవంతంగా అమలవ్వేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు సాగుతామనిఅన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జిల్లా సంక్షేమ అధికారి సునంద, డిపిఓ నాగేంద్రం, జిలా వైద్య అధికారి సిద్ధప్ప,యూనిసెఫ్ సభ్యులు పాల్గొన్నారు.

అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న కలెక్టర్ సంతోష్

తహసీల్దార్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన అదనపు కలెక్టర్

రైతుల సమస్యలు ఎప్పటికప్పుడే పరిష్కరించాలి : వనపర్తి అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్

వీపనగండ్ల ఆగస్టు 5, ప్రభాతవార్త: నిత్యం రైతులు తహసిల్దార్ కార్యాలయానికి వారి పనులపై వస్తున్నప్పుడు వారు వచ్చిన పనులను చేయకుండా మీరు కార్యాలయంలో కూర్చొని మీ ఇష్టం వచ్చిన పనులు చేసుకోవడం బాగాలేదు అని రైతులు పనులు వెంటనే చేసి పెట్టి వారిని వారి సొంత గ్రామాలకు పంపాలని వనపర్తి అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ తాసిల్దార్ వరలక్షి మ్మ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నాడు వీపనగండ్ల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయం దగ్గర వేచి ఉన్న వివిధ పనులకు వచ్చినటువంటి రైతులను చూసి ఆయన ఏ పనులపై వచ్చారు అనేదాన్ని ఆరాతీశారు. అయితే రైతులు కార్యాలయానికి వచ్చిన మాకు పనులు కావడం లేదు అని ఒకరు ఒకరిపై ఒకరు గుసగుసలాడుకుంటున్న విషయాన్ని అదనపు కలెక్టర్ విన్నాడు. కార్యాలయాలోపలికి వస్తూ వస్తూనే అధికారులపై ఆయన మండిపడ్డారు. అయితే కార్యాలయం దగ్గర ఉన్న రైతులు గత రెవెన్యూ సదస్సులో ఇచ్చినటువంటి దరఖాస్తులు ఇప్పటివరకు పరిష్కారం చేయడం లేదని సాదా బైనామాలు కానీ భూ సమస్యలు పైన కానీ వివిధ రకాలైనటువంటి సమస్యలతో ఇచ్చినటువంటి అర్జీలువనపర్తి జిల్లాలోనే వీపనగండ్ల మండలంలో ఎక్కువగా వచ్చాయని వాటిని ఎంతవరకు పరిష్కరించారు ఆ సమస్యలు ఉండేటటు వంటి అంశాలను ఆయన ఆరా తీశారు. తక్షణమే పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించకపోతే సీరియస్‌గా ఉంటుందని తాసిల్దారు వరలక్ష్మిని హెచ్చరించారు. కార్యాలయం చుట్టూ రైతులు రాకుండా ఎప్పటికప్పుడే వారి సమస్యలు పరిష్కరించాలని కార్యాలయం దగ్గర ఇప్పుడుకాన వచ్చినగుంపు మరొకసారి నాకుకాన రావద్దని హెచ్చరించారు. కార్యాలయ సిబ్బంది తదితరులు ఈయనతో పాటు ఉన్నారు.

కార్యాలయానికి వచ్చిన రైతులను చూసి తహసీల్దార్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అదనపు కలెక్టర్

బిఆర్ఎస్‌పై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కుట్రలు చేస్తున్నాయి

● హరీష్‌రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను వీక్షించిన గద్వాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు

గద్వాల, ఆగస్టు 5, ప్రభాతవార్త: బిఆర్ యస్ పార్టీ పై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కుట్రలు చేస్తున్నాయనీ బిఆర్ యస్ పార్టీ గద్వాల నియోజక వర్గ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాజీ మంత్రి హరీష్‌రావు నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ గద్వాల నియోజక వర్గ బిఆర్ యస్ పార్టీ నాయకులు వీక్షించారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొనేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని వారుఅన్నారు. మంగళవారంహైదరాబాద్ కేంద్ర,కార్యాలయ తెలంగాణ భవన్ నుంచి కాళేశ్వరం కమిషన్ పై అబద్ధపు ప్రచారాలు నిర్వహి స్తూ, ఇచ్చిన హామీలు అమలు చేయక కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కాలయ పనపై మాజీ మంత్రిహరీష్‌రావు మీడియా ద్వారా నిర్వహించిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను చూస్తుంటే కాంగ్రెస్, బీజేపీలు బిఆర్‌యస్ పార్టీపైకుట్రలు చేస్తున్నట్లు తెలుస్తుందని అన్నారు. ఒక్క అబద్ధం ఆడితే వెయ్యి అబద్ధాలు ఆడాల్సి వస్తదన్న పెద్దల మాటను కాంగ్రెస్ వాళ్ళు నిజంచేస్తున్నారు అని అన్నారు. కాళేశ్వ రంలో లక్ష కోట్ల అవినీతి అంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పనికి మాలిన అబద్ధం ఒకటి చెప్పి అధికారంలోకి వచ్చాక,ఆ అబద్ధం నిజమని నిరూపించేందుకు ఇప్పుడు వంద అబద్దాలు ఆడుతున్నారనీ కాంగ్రెస్ ప్రభుత్వంపై బాసుహనుమంతు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కమిషన్లు వేసిన, ఎంత విచారణ చేసిన, ఎన్ని వందల పేజీల రిపోర్టులు బయటపెట్టిన,ఎదుర్కొనేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు.60 ఏండ్ల మీ కాంగ్రెస్ ప్రభుత్వం లో సాధ్యం కానీ పనిని,కేవలం మూడేండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి తడారిన మడుల్లో నీళ్లు తడిపిన నాయకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. ఈ సమావేశంలో నాగర్‌దొడ్డి వెంకట రాములు, చక్రధర్‌రావు,జి.రాఘవేంద్ర రెడ్డి,అంగడి బసవరాజ్,పటేల్ జనార్దన్ రెడ్డి,ఆతుకూరి రెహమాన్,మోనేష్,కొత్తపల్లి వెంకటేశ్వర రెడ్డి, బీచుపల్లి,కురవ పల్లయ్య,ఎస్.రాము నాయుడు,గంజిపేట రాజు, వెంకటేష్ నాయుడు,టవర్ ముక్బల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ తిలకిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

బిజినేపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త: పాలెం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాల సుబ్బయ్య గూడెం పాఠశాలను జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి మురళీధర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ప్రాథమిక పాఠశాలలో తరగతి వారీగా విద్యార్

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

■ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి

గద్వాల టౌన్, ఆగస్టు5, ప్రభాతవార్త: మహిళా సంఘాలను బలోపేతం చేసి ఆర్థికంగా, ఉన్నతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి అన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం గద్వాల పట్టణంలోని అనంత ఫంక్షన్ హాల్‌నందు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, ఇందిరా మహిళా శక్తి ద్వారాకోటి మంది మహిళలకు కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ముందుకు వెళుతుందన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం 3500 ఇద్దరమ్మా గృహాలను మహిళల పేరున మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా నిరుపేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందించి, రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించడంజరిగిందని గుర్తు చేశారు.మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందజేసి బస్సులకు యజమానులు చేసి ఉపాధి

మహిళా సంఘాలసభ్యులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి

కల్పిస్తున్నామని, అంతేగాక పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, క్యాంటీన్లు ఏర్పాటు చేసి ఆదాయం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి దశలవారీగా సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్. ఈ సమావేశంలో కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం మహిళలనుకోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు ప్రత్యేక పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మహిళల కోసం ప్రభుత్వం గద్వాల మండలానికి 1,587 కొత్త రేషన్ కార్డులు,4877 మంది పేర్లనురేషన్ కార్డులలోకొత్తగా నమోదు చేసి అందించడం జరుగుతుందన్నారు. అంతేగాక మహిళా సంఘాలకు 50.61 లక్షల వడ్డీ లేని రుణాలను, 53

సమావేశానికి హాజరైన మహిళలు

సంఘాలకు 7.87కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలలో కొత్తగా సభ్యులుగా చేరేందుకు తమ పేర్లు నమోదుచేసుకొనిప్రభుత్వం కల్పిస్తుంది సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోనీ అభివృద్ధి చెందాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు రుణాల చెక్కు, వడ్డీ లేని రుణాల చెక్కులను, లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, మార్కెట్‌కమిటీ చైర్మన్‌హనుమంతు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలో లక్ష రూపాయలు జమ

■ ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్న లబ్ధిదారులు

నవాబుపేట, ఆగస్టు5 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదోడికి సొంతింటి నిర్మాణంలో భాగంగా తొలివిడతగా బేస్మెంటుకు లక్ష రూపాయల మంజూరు చేయగా ప్రభుత్వానికి రుణపడి ఉంటా మని కూచూరు గ్రామానికి చెందిన బ్యాగరీ యాదయ్యకు లక్ష రూపాయల మొదటి విడతగా తన ఖాతాలో ప్రభుత్వం జమ చేసింది. అలాగే రుద్రారం గ్రామానికి చెందిన గొల్ల శివయ్యకు లక్ష రూపాయలు జమ కాగా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు తొలి అడుగు వేసింది. ఈ పథకం తొలిదశలో భాగంగా అత్యంత నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసిన నేపథ్యంలో ఇందిరమ్మ లబ్దిదారులకు సోమవారం రాత్రి మొదటి విడతగా లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేశారు. ఖాతాలో డబ్బులు జమ అయిన విషయం తెలుసుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి రుణపడి ఉంటామని గత 10 సంవత్సరాలుగా నోచుకోలేని పేదోడి సొంతింటి గల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరదర్శకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు చేపట్టి ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులకు మొదటి విడతగా లక్షరూపాయలను ఖాతాలో జమ చేయడం పేదోడి సొంతింటి కలను నెరవేర్చి సమయానికి లక్ష రూపాయల నగదును అందించారని, నియోజకవర్గ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వానికి గ్రామ కాంగ్రెస్ నాయకులకు ఇందిరమ్మ కమిటీసభ్యులకురుణపడిఉంటామనిఈసందర్భంగా తెలియజేశారు.

కొత్త సూగురు పంచాయతీ సెక్రటరీగా శివశంకర్ బాధ్యతల స్వీకరణ

పెబ్బేరు, ఆగస్టు5 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కొత్త సూగురు గ్రామ పంచాయతీ సెక్రెటరీగా పనిచేస్తున్న సుభాషిణి గత మూడు రోజుల కింద జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయడం జరిగింది విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం వల్ల తొలగించడమే ప్రధాన కారణమని తెలియజేశారు. బూడిదపాడు పంచాయతి సెక్రటరీగా పనిచేస్తున్న శివశంకర్, ఇంఛార్జి పంచాయతీ సెక్రటరీగా నియమించామని ఇంఛార్జి ఎంపీడీవో రోజా తెలియజేశారు.

కరివెన రిజర్వాయర్‌ను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్

కరివెన ప్రాజెక్టును సందర్శించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డి

భూత్పూర్,ఆగస్టు 5,ప్రభాతవార్త : భూత్పూర్ మండలం కరివెన రిజర్వాయర్(పాలమూరు-రంగారెడ్డి శ్రీకురుమూర్తిరాయ)ప్రాజెక్టును జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డి మంగళవారం సందర్శించారు.ప్రాజెక్టు నిర్మాణ పనుల్ని కలెక్టర్ పరిశీలించారు.ఇక్కడి పనులపై డీఈఈను అడిగి తెల్సుకున్నారు. వర్షాకాలంలో రిజర్వాయర్‌లో నీరు వచ్చిచేరుతున్నందున అన్ని చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డి అధికారులను ఆదేశించారు.

గార్లపాడును మండల కేంద్రంగా ప్రకటించాలి

మాట్లాడుతున్న మండల సాధన సమితి నేతలు

కోయిలకొండ, ఆగస్టు5 ప్రభాతవార్త: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలోపు కోయిలకొండ మండలంలోని గార్లపాడు గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించాలని మండల సాధన సమితి కో కన్వీనర్ వెంకటరామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సమయంలో గార్ల పాడు గ్రామాన్ని మండలంగా ప్రకటిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.గార్లపాడు మండలం కావడానికి అన్నిఅర్హతలు కలిగి ఉందన్నారు.గార్లపాడు గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికారెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి నేతలు ఆంజనేయులు, కృష్ణ యాదవ్, హనుమంతు, రాజు గౌడ్, బొట్టు వెంకటయ్య, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

విస్తృతంగా ఎరువుల దుకాణాల తనిఖీలు

ఉప్పునుంతల, ఆగస్టు 5 ప్రభాతవార్త : మండలంలో ఉన్న ఎరువుల దుకాణాలను మంగళవారం జిల్లా వ్యవసాయ సంచాలకులు యశ్వంత్ రావు తనిఖీలు నిర్వహించారు. ఎరువుల దుకాణంలో రైతులకు సరిపడు యూరియా, డిఏపి అందుబాటులో ఉందా లేదా, రైతులకు ఎక్కడ ఇబ్బందులు కాకుండా చూడాలని ఎరువుల దుకాణ యజమానులకు సూచించారు. మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలోతిరుమల ట్రేడర్స్,ఆగ్రో రైతు సేవకేంద్రం ఉప్పునుంతల, స్థానికంగా ఉన్న పిఎసిఎస్‌లో విక్రయిస్తున్న చేస్తున్న ఎరువుల స్టాకు, రైతులకు సకాలంలో అందిస్తున్న యూరియా పట్ల ఆరా తీశారు. జిల్లా వ్యవసాయ శాఖ సంచాలకులు యశ్వంత్ రావు తో పాటు అచ్చంపేట డివిజనల్ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్‌లు ఉన్నారు.

పోతురాజు ఆలయానికి కంచు గుడిగంట వితరణ

ఆలయానికి కంచు గుడిగంట అందజేస్తున్న దృశ్యం

దామరగిద్ద, ఆగస్టు 5 ప్రభాతవార్త: మండలం పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో నూతనంగా నిర్మించబడుతున్న శ్రీశ్రీశ్రీ పోతురాజు స్వామి ఆలయానికి నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన శ్రీసాయి ఇంటీరియర్ కన్స్ట్రక్షన్ ప్రోపరేటర్ రుద్రారెడ్డి మంగళవారం సందర్శించి కంచు లోహపు గుడి గంటను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ఎక్కడలేని విధంగా శ్రీశ్రీశ్రీ పోతురాజు స్వామి ఆలయం పూర్తిగా రాతితో నిర్మిస్తున్న ఆలయం ఇంత పెద్ద ఎత్తున కేవలం అన్నాసాగర్ గ్రామంలో నిర్మిస్తున్న గ్రామ ప్రజలకు పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుడిగంట దాతకు గ్రామ ప్రజలు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మెన్స్ రైట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్, అనంతయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి మల్లేష్, మాజీ సర్పంచ్ రాములు,శ్రీదర్, కుర్వ శివశంకర్, గోవిందర్‌గౌడ్, అంజయ్యగౌడ్, వెంకట్రాములు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేత మందడి సరోజ్‌రెడ్డికి ఘన సన్మానం

భూత్పూర్,ఆగస్టు 5,ప్రభాతవార్త: బీఆర్ఎస్ నాయకుడు మందడి సరోజ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా భూత్పూర్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సరోజ్‌రెడ్డి తన జన్మదిన వేడుకల్ని తొలుత భూత్పూర్ శివాలయంలో ప్రత్యేక పూజలతో ఆరంభించారు. అనంతరం నాయకులు ,కార్యకర్తలు భారీగా ర్యాలీ నిర్వహించి పార్టీ పట్టణ కార్యాలయంలో కేక్ కట్ చేసి పరస్పరం స్వీట్లు పంచిపెట్టి మందడి సరోజ్‌రెడ్డిని పూల మాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డితో పాటు పార్టీ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,మనెమోని సత్యనారాయణ, టిమురళిధర్‌గౌడ్, మేకలసత్య నారాయణ, ఆకులవెంకటయ్య,మొహ్మద్ సాధిక్,గడ్డం ప్రేమ్‌కుమార్,గడ్డం రాములు,గొడుగు వెంకటరాజు, పులగుర్ల మల్లేష్,యాదిరెడ్డి, ఫసియొద్దిన్,చిన్న,అంజి,బాలరెడ్డి,సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ తిరుపతయ్యగౌడ్,సత్తూర్ సురేష్‌గౌడ్,గడ్డండీలర్ నర్సింహులు,సత్తూర్ రాకేష్‌గౌడ్ ఆకుల రాములు, రమేష్‌చందర్, రాజుగౌడ్,జయపాల్ నాయక్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

స్వామివారికి తులాభారం

నారాయణపేట టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త : శక్తి పీఠం ఆధ్వర్యములో ఘనంగా అన్నపూర్ణేశ్వరి నిత్యాన్నదాన సత్రం 5వ వార్షికోత్సవం, స్వామీజీ 46వ జన్మదిన వేడుకలు తులాభారంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శక్తి పీఠం శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానంలో అత్యంత వైభవంగా భక్తుల మధ్య నిర్వహించారు. శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ డా.స్వామి శాంతానంద పురోహిత్ జన్మదినోత్సవ సందర్భంగా బెల్లం,బియ్యంతో నిర్వహించారు. అన్నపూర్ణేశ్వరి నిత్యాన్నదాన సత్రం 5వవార్షికోత్సవం సందర్భంగాఅన్నపూర్ణేశ్వరి నిత్యాన్నదాన సత్రం సేవకులను సైతం ఘనంగా సన్మానించారు. అనంతరం శక్తిపీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ డా. స్వామి శాంతానందపురోహిత్ భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు, శక్తి పీఠం కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నారాయణపేట టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త : ఉపాధ్యాయ, విద్యా రంగంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కారంచేయాలని కోరుతూ యుఎస్‌పిసి తీసుకున్న దశల వారీ ఆందోళన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్‌ను అమలు చేయాలన్నారు. ఎండింగ్ లో ఉన్న డి ఎపిఆర్‌సిని వెంటనే ప్రకటించాలన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను సమస్యను పరిష్కరించాలన్నారు, ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలన్నారు. కేజీబీవీ, యుఆర్ఎస్, ఎస్ఎస్ఏ ఉద్యోగుల బేసిక్ పెనుఅమలు చేయాలన్నారు.పదోన్నతులను వెంటనే కల్పించాలన్నారు. ఆగస్టు 23న హైదరాబాదులో జరిగే ఉపాధ్యాయుల ధర్నాలకు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏవో జయసుధకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్, టిపి టిఎఫ్, డిటిఎఫ్ సంఘాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

ధర్నాలో మాట్లాడుతున్న వివిధ సంఘాల నాయకులు

రాజ్యాంగం అందరికి సమాన హక్కులు కల్పించింది

- న్యాయ సలహాల కోసం 15100 డయల్ చేయండి
- న్యాయ విజ్ఞాన సదస్సులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, డిఫెన్స్ కౌన్సిల్ కె.లక్ష్మిపతి గౌడ్

నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 5 ప్రభాతవార్త: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ బోయ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మంగళవారం బొమ్మనుపాడు గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ డిఫెన్స్ కౌన్సిల్ కె.లక్ష్మిపతి గౌడ్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్, డిఫెన్స్ కౌన్సిల్ వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారంఅందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడాలేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా మరియు ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతాయని అవగాహన కల్పించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్యారా పేదలకు ఉచిత న్యాయాన్ని ప్రజల వద్దకు పొందవచ్చు అన్నారు. వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు 18 ఏళ్లు నిండకముందే వారికీ పెళ్లిళ్లు చేస్తున్నారనితెలిపారు.అక్షరాస్యత చట్టపరమైన అవగాహన ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్య వివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ,పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్య

మాట్లాడుతున్న డిఫెన్స్ కౌన్సిల్ కె.లక్ష్మిపతి గౌడ్

వసర సరుకుల చట్టంద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్,వోల్డీగే హోమ్,గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన,ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివిన్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయంఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మిపతి గౌడ్, పంచాయతీ సెక్రటరీ వేణు గోపాల్, అనిల్ కుమార్, ఏఈఓ వి. కుర్మన్న, మల్లికార్జున్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలలో అవసరమైన పరికరాలను సిద్ధంగా ఉంచాలి

- గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల టౌన్, ఆగస్టు5, ప్రభాతవార్త: ఖరీఫ్ 2025 సీజన్ త్వరలోప్రారంభం కానునందున కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన పరికరాలు సిద్ధంగా ఉంచాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని తనఛాంబరులో ఖరీఫ్ 2025 సీజన్‌కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉన్న అవసరమైన పరికరాల పరిశీలన, అవసరమైన పరికరాల ప్రతిపాదనలపై సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ కమిటీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్స్, మాయిశ్చర్ మీటర్లు, ఎలక్ట్రానిక్ తూకాలు, ప్యాడి క్లీనర్లు, ప్యాడి డ్రయర్లు, ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్లు, క్యాలిఫార్స్, హస్కి రిమూవర్లు వంటి పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ఇంకా అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. అవసరమైన పరికరాల వివరాలను 2 రోజుల్లో జిల్లా మార్కెటింగ్

అధికారులతో మాట్లాడుతున్న అధనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

శాఖఅధికారికి తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఖరీఫ్ సీజన్‌కు ప్రకటించినున్న కనీస మద్దతు ధరలపై స్పష్టమైన అవగాహన ఏఈఓల ద్వారా కల్పించాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా కోపరేటివ్ అధికారి శ్రీనివాసరావు, డిఆర్‌డిఓ ఎఓ సిద్దయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు ప్రజలకు వైద్య పరీక్షలు

ఆత్మకూరులో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహింపజేస్తున్న మున్సిపల్ కమిషనర్

ఆత్మకూర్ ఆగస్టు5, ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో విషజ్వరాలు ప్రబలకుండా మున్సిపల్ కమిషనర్ శశిధర్ ప్రత్యేక చొరవ తీసుకొని మంగళ వారం రోజు పట్టణంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహింపజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం సీజన్లో డెంగీ, మలేరియా వంటి అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రజలు వైద్య పరీక్షలు నిర్వహించుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటుగా అంతర్గత రహదారుల్లో సైతం మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు పచ్చదనం పరిశుభ్రత పాటి స్తూ స్వచ్ఛ ఆత్మకూర్ ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలకు పట్టణ ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందించాలని ఆయన అన్నారు. మలేరియా వంటి అంటు వ్యాధుల మూలంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకూడదని ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశానుసారం ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పట్టణంలోని ఆయా కాలనీలలో ప్రజలకు ప్రభుత్వ అధికారులు తమ వద్దకు వచ్చి నిర్వహించే పరీక్షలను ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కెమిస్ట్రి డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా గందె ఉమాకాంత్

నారాయణపేట టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా కెమిస్ట్రి డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం గూడూరు సత్యం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గందె ఉమాకాంత్,కార్యదర్శి కొండ విజయకుమార్, కోశాధికారి యం. దయానంద్‌తో బాటు పలువురు సభ్యులను ఎన్నుకున్నారు. అంతకు ముందు సాయి హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన జిల్లా కెమిస్ట్రి, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యుల సమావేశంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి మాట్లాడుతూ ఆన్‌లైన్ ఫార్మాసి పెరుగుదల, జన్ రిక్ మెడికల్ షాపులప్రభావం, ప్రభుత్వ నియంత్రణలు, జిఎస్టిఫైలింగ్ సమస్యలు బిల్లింగ్ అన్నిరకాల అంశాలను పరిష్కరించేందుకు నిరంతరం సైనికునిలా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్,రఘుపతి, కోశాధికారి జనార్దన్,లక్ష్మణ్ కోస్గి,మక్తల్ సభ్యులు శశిదర్ శంకర్ శశికాంత్ ,మదన్ రెడ్డి, ఉమాకాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన

ఊట్కూర్, ఆగస్టు5 ప్రభాతవార్త: జిల్లా వికలాంగుల, వయోవృద్ధుల ట్రాంజెండర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలోని ఉట్కూర్ మండలంలోని బిజ్వార్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వాలంటీర్ లక్ష్మికాంత్, మాట్లాడుతూ ఈ డ్రగ్స్ అనేది మన దేశానికి పట్టిన రోగం అని, గంజాయి వాడటం వల్ల కలిగే నష్టాల గురించి, వాటిని తీసుకుంటే జీవితాలు నాశనం అవుతాయని డ్రగ్స్‌కి దూరంగా ఉండాలని అన్నారు. యువత మీదే టార్గెట్ చేస్తున్నారని, యువత ఈ మాదక ద్రవ్యాలకు బానిస అవ్వకుండా,చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, మంచిగా చదివి మంచిస్థాయిలో ఉండాలని, ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకునిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్ కుమార్, రమేష్, గోపాల్‌నాగరాజు,మనోహర్,హర్షద్, నషముక్త్ భారత్ అభియాన్‌వాలంటీర్‌లక్ష్మికాంత్,సంధ్య,స్టాఫ్, పిల్లలు పాల్గొన్నారు.

గార్లపాడులో రేషన్ కార్డుల పంపిణీ

కోయిలకొండ, ఆగస్టు5 ప్రభాతవార్త: కోయిలకొండ మండలంలోని గార్లపాడు గ్రామంలో మంగళవారం నూతన రేషన్ కార్డులను మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లికార్జున్ గౌడ్, మాజీ సర్పంచులు దస్తగిరి, శ్రీహరి గౌడ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డుల కోసం గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూసి నిరాశ చెందారన్నారు. పేద ప్రజల కష్టాలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులు నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి, సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ శ్రీపాదరావు, ఎస్ఎంసి చైర్మన్ కొండ మల్లేష్‌గౌడ్, కావలి గోపాల్, మండల రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ సాయి, డీలర్లు సంజీవరెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పీయూ అకాడమిక్ ఆడిట్ సెల్ కోఆర్డినేటర్‌గా రవికుమార్

మహబూబ్‌నగర్, ఆగస్టు5, ప్రభాతవార్తః పాలమూరు యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన డాక్టర్ రవికుమార్ ను అకాడమిక్ ఆడిట్ సెల్ కోఆర్డినేటర్ గా నియమించారు. ఈమేరకు ఉపకులపతి ఆచార్య జిఎన్ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. రిజిస్ట్రార్ ఆచార్యపూస రమేష్ బాబు, అకాడమీ ఆడిట్ సెల్ డైరెక్టర్ చంద్ర కిరణ్ తో కలిసి వీసీ రవికుమార్‌కు ఉత్తర్వుల కాపీనిఅందజేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి, రవికాంత్,కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ గా డాక్టర్ గౌస్ మోహిద్దీన్ నియమించారు. ఈమేరకు పాలమూరు యూనివర్సిటీలో కంప్యూటర్స్ అప్లికేషన్స్ విభాగానికి చెందిన డా గౌస్ మోహింద్దీన్ గారిని ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ గా నియమిస్తూ, అదేవిధంగా లా కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ గా పాలమూరు యూనివర్సిటీలో రాజనీతి శాస్త్ర విభాగానికి చెందిన సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ భూమయ్యను వీసీ శ్రీనివాస్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

లింగాల, ఆగస్టు 5 ప్రభాతవార్త: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసిడిఎస్ సిడిపిఓ దమయంతి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని అంబటి పల్లి గ్రామంలో 3వ అంగన్వాడి కేంద్రంలో బాలింతలు, గర్భిణులకు తల్లిపాల విశిష్టత పై అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ తల్లిపాలలో అధిక పోషకాలున్నాయని, పుట్టిన గంటలోపు తల్లికి వచ్చే పాలను ముర్రుపాలంటారని, ముర్రు పాలు పిల్లలకు అమృతం వంటిదని బిడ్డకు తప్పనిసరిగా పట్టించాలని సూచించారు. తల్లిపాలను ఇవ్వడం వల్ల చిన్నారుల్లో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉండవని ,రోగ నిరోధక శక్తి అధికంగా ఉండే తల్లిపాలకు మించిన దివ్య ఔషధం చిన్నారులకు లేదని తల్లిపాలతో బిడ్డకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అపోహలు వీడి తల్లి తనపాలను బిడ్డకు ఆరు నెలలపాటు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. నిరుపేదగర్భిణులు,బాలింతలకు పోషక విలువలున్న ఆహారాన్నిఅందించాలనే లక్ష్యంతో ప్రభుత్వంఅందిస్తున్న పౌష్టికాహారాన్నిసద్వినియోగపరచుకోవాలని సూచించారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజా,ఏఎన్ఎంలుమంల్లీ భాయి,సుజాత అంగన్వాడీ టీచర్‌లు జయమ్మ, శాంతమ్మ, అంజలి,ఆశాకార్యకర్తలిలవేలమ్మ ఆయాలుసూరమ్మ,మంజుల,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

సాదారణ ప్రసావాల సంఖ్య పెంచాలి

● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయ చంద్రమోహన్

మక్తల్ టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త: మక్తల్ మండలంలోని కర్నే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నారాయణపేట జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి జయ చంద్రమోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవలకు వివరాలు అడిగి తెలుసుకుని ప్రజలకు వైద్య సేవలు అన్ని వేళలా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలని, గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారంపై దృష్టి పెట్టి వారికి సరైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారి సంతోషికి సూచించారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకుని ఆసుపత్రిలో అవసరమైన సౌకర్యాలను సమకూర్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రెండు బైకులు ఢీకొని ముగ్గురికి గాయాలు

పెబ్బేరు, ఆగస్టు 5 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పెబ్బేర్ మున్సిపాలిటీ నేషనల్ హైవే రోడ్ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా మంగళవారం అతివేగంతో రెండు బైకులు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. హన్వాడ మండలానికి చెందినపింగళి నాగేశ్వర్, వైశాఖపూర్ గ్రామానికి చెందిన రాజు,మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడే ఉన్న కొందరు 108 కి ఫోన్ చేయడంతో వెంటనే చేరుకున్న108 సహాయంతో వనపర్తిఏరియా ఆసుపత్రికి తరలించారు. ఢీకొన్న వాహనాల నంబరు టీఎస్ జీరో06 ఈఈ 7893, టీఎస్ 33జి 2616 రెండు ద్విచక్ర వాహనాలు ఒకరి కొకరు ఎదురుగా ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలవగా ఒకరికి స్వల్పంగా తగిలాయని వీరిని వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు సమాచారం మిగతా వివరాలు తెలియాల్సి ఉంది.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై వినతి

ధన్వాడ, ఆగస్టు 5 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ధన్వాడ గ్రామపంచాయతీలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్‌కు ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వై.రాజు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 ఇవ్వాలని వినతి పత్రంఇవ్వడం జరిగింది మండలంలోని ఉన్న అన్ని గ్రామాల సెక్రెటరీలకు వినతి పత్రాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం పిలుపులిచ్చాయి ఈ పిలుపులో భాగంగా మంగళవారం ధన్వాడ కార్మికులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి .రాములు, కథలప్ప, పాండు, జోగప్ప, నరసింహులు, శీను తదితరులు పాల్గొనడం జరిగింది.

పదోన్నతులలో నిబంధనలు పాటించాలి

వనపర్తి, ఆగస్టు5 ప్రభాతవార్త: గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్, పి.ఎస్.హెచ్ఎం లకు ప్రభుత్వం ప్రకటించిన పదోన్నతుల ప్రక్రియలో మార్గదర్శకాలు అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్, డిటిఎఫ్ నాయకులు డిఇఓ అబ్దుల్ ఘనిని కోరారు. మంగళవారం ఆయనకు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని పాఠశాలల్లో ఉన్న పోస్టులను రద్దు చేయకుండా అవసరమైన చోటకు బదిలీ చేయాలని కోరారు. పదోన్నతులో సీనియార్టీ లిస్టులు, ఎస్సీఎస్టీల రోస్టర్ మెరిట్ లిస్టులను భహిర్గతపరచాలని కోరారు. అట్లాగే కుటుంబ సర్వే చేసిన ఉపాధ్యాయులకు సిసిఎల్ ప్రోసిడింగ్ వెంటనే ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు ఎస్. రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య, డిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. శ్రీనివాసులు, శివారెడ్డి రాష్ట్ర నాయకులు కే.ఏసోఫ్, మద్దిలేటి,చంద్రశేఖర్, యూటిఎఫ్ నాయకులు హమీద్, బి.వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్ తిమ్మప్ప, మురళి, డి.రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

కృష్ణ, ఆగస్టు 5 ప్రభాతవార్త: కృష్ణ మండల కేంద్రంలో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను సైతం కలెక్టర్ పరిశీలించారు. ప్లాస్టరింగ్ దశలో ఉన్న పీహెచ్ సి భవనం లోపల కొనసాగుతున్న మెడికల్ ఆఫీసర్ గది, స్టాఫ్ రూమ్, ఫార్మసీ, ఇమ్యూనైజేషన్ గదులను పరిశీలన చేశారు. నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయని సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రశ్నించగా మరో మూడు నెలల్లో నిర్మాణ పనులు పూర్తవుతాయని వారు తెలిపారు. పిహెచ్ సీ చుట్టూ ప్రహరీ నిర్మాణం ప్రతిపాదనల్లో ఉందా లేదా? అడిగి తెలుసుకున్నారు. జింకల పార్కు ఏర్పాటు కోసం ముడుమాల్ శివారులో ప్రభుత్వ స్థలాన్ని అటవీ శాఖ అధికారులకు అప్పగించారా లేదా అని రెవెన్యూ అధికారులను అడిగిన కలెక్టర్ వెంటనే అప్పగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, టీజీఎంఎస్ఐడీసీ ఈఈ వేణుగోపాల్, డీ.ఈ. కృష్ణ మూర్తి, ఏ.ఈ. సాయి మురారి, కృష్ణ తహసిలార్లు శ్రీనివాస్, ఎంపీడీఓ రెవెన్యూ అధికారులు ఉన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చండి

ఊట్కూర్, ఆగస్టు 5 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం లో ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న కూలీలను గుర్తించి రూ.12000 ఆత్మీయ భరోసా ఇవ్వాలని చెప్పి ఉట్కూరు మండలంలోని గ్రామాలు బిజ్వారం, మల్లేపల్లి, చిన్న పొర్ల లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గ్రామ పంచాయితీ కార్యదర్శులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ అయినా ఆత్మీయ భరోసా ఇప్పటికీ అధికారం చేపట్టి 18 నేలలు అయినాఇవ్వనేలేదు. అలాగే వ్యవసాయ కూలీలకు యన్ఆర్ఇజియస్ పని నిబంధనలు వర్తింప చేయాలి. వ్యవసాయ కార్మికసంఘం మండల ప్రధానకార్యదర్శి మల్లేష్, జిల్లా నాయకులు కనుకరాయుడు, గోవర్ధన్‌రెడ్డి, బి.నరసింహ,వెంకటేష్, బాలప్ప, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

పిఆర్‌సి ప్రకటించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ధర్నా

మహబూబ్‌నగర్, ఆగస్టు5 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసి) మహబూబ్నగర్ జిల్లా స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:00 గంటలకు దాకా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా శిబిరాన్ని ప్రారంభిస్తూ టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కే రవికుమార్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు మహమూద్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాలలు ఉపాధ్యాయులకు సంబంధించిన పలు సమస్యలు అపరిస్కృతంగా ఉన్నాయని, మౌలిక వసతులు పట్ల తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతున్నదని, ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులలో రాష్ట్ర ప్రభుత్వం విశ్వాసం కలిగించలేకపోతున్నదని ఉపాధ్యాయుల్లో అశాంతి అసంతృప్తి పెరుగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడిచిన సమస్యలు పరిష్కారం కావడంలేదని వీటి పరిష్కారం కోసం దశల వారి పోరాటాలు నిర్వహిస్తున్నామని ఆగస్టు 23వ తేదీన రాష్ట్రంలో మహా ధర్నా నిర్వహిస్తామని అన్నారు. అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని, సిపిఎస్ యాజమాన్యం వాటాను ఉపాధ్యాయుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయాలని, 398 టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం భాగస్వామ్య సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు టీఎస్ యుటిఎఫ్ యన్ వెంకటేష్, డిటిఎఫ్ ప్రభాకర్, టిపిటిఎఫ్ నవీన్, ఏపీ యు టి ఏ ఉర్దూ టీచర్ యూనియన్ జలీల్‌లుద్దీన్‌ల నాయకత్వంలో నిర్వహించగా అన్ని సంఘాల జిల్లాల అధ్యక్షులు కె.రవి కుమార్, రవీందర్ గౌడ్, మహమూద్‌లు అధ్యక్షత వహించి నిర్వహించారు. 31 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ గారికి సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఆర్ నర్సింలు, పి.ఉమాదేవి,వేణుగోపాల్, జయంతి,హేమంత్ శ్రీను, మన్యం,అజయ్,ఎస్.వెంకటయ్య జయంతి శంకర్‌నాయక్,రాధ, శివరాజ్, టి.రాములు, తిరుపతమ్మ విజయలక్ష్మి, అక్తర్ హుస్సేన్, చంద్రయ్య,జావేద్, వేణుగోపాల్ వర్మ,రాఘవాచారి,సృజన, కురుమయ్య,బోరు కృష్ణయ్య ,వెంకటేష్,ఆదిత్య, నర్సప్పలతోపాటు100 మందికి పైగాఉపాధ్యాయులు ధర్నాకు హాజరయ్యారు.

స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించాలి

● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 5 ప్రభాతవార్త: ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పరెడ్ గ్రౌండ్‌లో వేదిక, విఐపిలు, అధికారులు, మీడియా,ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. పరేడ్ మైదానంలో త్రాగు నీరు, పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అటవీ,వ్యవసాయ,ఉద్యాన,జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ, మెప్మా,మిషన్ భగీరథ,పశుసంవర్తక శాఖ,విద్యా శాఖ, ఐ.సి.డి.ఎస్,మత్స్య శాఖ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,చేనేత జౌళి శాఖ లు స్టాళ్లు,వ్యవసాయ శాఖ,నగర పాలక సంస్థ,అటవీ శాఖ,పౌర సరఫరాల శాఖ,అర్.టి.సి.,పోలీస్,గృహనిర్మాణం,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి,అగ్ని మాపక శాఖ శకటాలు ఆయా శాఖలు సాధించిన ప్రగతిని తెలుపుతూ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎస్.పి.పోలీస్ బందోబస్తు,గార్డ్ ఆఫ్ ఆనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డి.ఈ.ఓ.ను ఆదేశించారు. మెడికల్, ఏమర్జెన్సీ వైద్య సేవలు అందించేందుకు వైద్య బృదం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు.నిరంతర విద్యుత్ సరఫరా,లైటింగ్,జనరేటర్ ఏర్పాటు చేయాలని ఎస్.పి.డి.సి.ఎల్. అధికారిని ఆయన ఆదేశించారు.సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, ,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఏనుగు నర్సింహారెడ్డి,డి.ఎస్.పి.వేంకటేశ్వర్లు,ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, డిఈ ఓ ప్రవీణ్ కుమార్,డి.ఫ్. ఓ సత్య నారాయణ,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, డిఎస్ఓగంప శ్రీనివాస్‌వివిధ శాఖలజిల్లా అధికారులు పాల్గొన్నారు.

నిర్వాసిత కుటుంబాలకు కేటాయించే ప్లాట్ల పనులను వేగవంతంగా పూర్తిచేయాలి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 5 ప్రభాతవార్త : ఉదండపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు కేటాయించే ప్లాట్ల పనులను వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, మిషన్ భగీరథ, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉదండాపూర్ రిజర్వాయర్ కింద వల్లూరు, ఉదండపూర్, తుమ్మలకుంట తండా, రేగడిపట్టి తండా, చిన్నగుట్ట తండా,శామగడ్డ తండా,ఒంటిగుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రంలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు, అవార్డు అందుకున్న వారందరికి పునరావాసం కింద మూడు వందల గజాల స్థలం, వారి అవసరాలకు ప్రైమరీ హెల్త్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ పాఠశాల,అంగన్వాడి కేంద్రాలు,వెటర్నరీ హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ భవనం, పార్కులను, రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, ఓవర్ హెడ్ ట్యాంక్, మిషన్ భగీరథ పైపులు వంటి మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్వాసితులకు కేటాయించే స్థలాలను అన్ని రకాల పనులను వేగవంతంగాపూర్తి చేసి వారికి కేటాయించాలని కలెక్టర్ అన్నారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఎప్పటిక ప్పుడు పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించి పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఎ. నరసింహా రెడ్డి, ఆర్డీవో నవీన్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సర్వే లాండ్ రికార్డు,పంచాయతీరాజ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ కమిటీ సంతకం లేకుండా భోజనం వండకూడదు

● గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

వంటగదిలో భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల టౌన్ , ఆగస్టు 5, ప్రభాతవార్త: విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారాన్ని సమయానికి అందించాలని, ఫుడ్ కమిటీ సంతకం లేకుండా భోజనం వండకూడదని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో మౌలిక సదుపాయాల కొరతకు గురవుతున్న విద్యార్థులు ఆందోళనకు దిగిన నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ మంగళవారం స్వయంగా వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థులు,ఉపాధ్యాయులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను విని, తక్షణ చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమం విషయంలో ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందని తెలిపారు.విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలనీ,వాటిని వెంటనే పరిష్కరించే విధంగాచర్యలు తీసుకుంటామని సూచించారు. వసతిగృహ వార్డెన్‌పై విచారణ జరిపి పూర్తి నివేదికను అందజేయాల్సిందిగా జిల్లా బీసీ సంక్షేమ అధికారికి ఆదేశించారు. ఫుడ్ మెనూ ప్రకారం ప్రతి రోజు విద్యార్థులకు పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యతను అధికారులు కచ్చితంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు.ఆహార నాణ్యతపై పర్యవేక్షణకు వసతిగృహంలో మూడుమంది విద్యార్థులతో కూడిన ప్రత్యేక ఫుడ్ కమిటీని ఏర్పాటు చేయాలని, వారు వంటకు ముందు సరఫరా అయ్యే పదార్థాలను పరిశీలించి స్టాక్ రిజిస్టర్‌పై సంతకం చేయాలని ఆదేశించారు. వంట అనంతరం భోజన నాణ్యతను పరిశీలించి ఏమైనా లోపాలు ఉంటే ముందుగా తెలియజేయాలన్నారు. కమిటీ సభ్యులను ప్రతి నెల నూతనంగా ఎంపిక చేయాలని, కమిటీ సభ్యులు నిరక్ష్యంగా వహించినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.మెనూను పాటించకపోతే ఫిర్యాదు చేయేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్‌ను అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి నిశిత, వార్డెన్ రజిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో సమస్యల గురించి అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

డే కేర్ సెంటర్ ఏర్పాటు పై కలెక్టర్ సమీక్ష

నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు5 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రాలలోనూతనంగా ప్రవేశపెడుతున్న వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ఏర్పాటు కోసం నారాయణ పేట జిల్లా కేంద్రంలో అనువైన భవనాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. నూతన డే కేర్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తులు కోరగా కేవలం ఒక దరఖాస్తు మాత్రమే రావడంతో మంగళవారం సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులతో కలెక్టర్ తన ఛాంబర్ లో డే కేర్ సెంటర్ ఏర్పాటు అంశంపై చర్చించారు. వారం రోజులలో డే కేర్ సెంటర్ కోసం ఏదైనా ప్రభుత్వ భవనాన్ని చూడాలని కలెక్టర్ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జయ చంద్రమోహన్, సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు కే.సుదర్శన్ రెడ్డి, ఎఫ్ఆర్ఓ సాయి పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకారం

టైల్స్ వేయించిన పూర్వ విద్యార్థులు

నర్వ, ఆగస్టు 5 ప్రభాతవార్త : తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతుగా చేయూతని అందించాలనే లక్ష్యంతో 2001 02 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి సహకారం అందించడంజరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధన్ తెలిపారు.నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001,02 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆర్.అయ్యన్న, డి.దివాకర్‌ల ఆధ్వర్యంలో బ్యాచ్ తరపున పాఠశాలలోని వాటర్ ప్లాంట్ దగ్గర తాగునీటి మరియు హ్యాండ్ వాష్ పాయింట్స్‌కు సుమారు 35,000/ఖర్చు తో టైల్స్ వేయించడం జరిగిందన్నారు.ఇట్టి ప్లాంటును నర్వ మండల తహసిల్దార్ మల్లారెడ్డి,ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ బి.రామ్ రెడ్డి ల చేతుల మీదుగా ప్రారంభించారు.గత విద్యాసంవత్సరం పనిచేయకుండా ఉన్నటువంటి ప్లాంట్ ను తొలగించి దాని స్థానంలో 1 లక్ష రూపాయల ఖర్చుతో 500 ఎల్‌పిహెచ్ సామర్థం గల వాటర్ ప్లాంట్ మిషన్ ను ఇదేబ్యాచ్‌కు చెందిన విద్యార్థులుఏర్పాటు చేయించటం జరిగిందన్నారు.తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతుగా చేయూతని అందించాలనే లక్ష్యంతో గత కొన్నేళ్లుగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తూ పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లేష్, మన్యం, ప్రకాష్, శ్రీశైలం, శ్రీనివాసులు, మురళి ప్రసాద్, విజయలక్ష్మి ,రాజు, స్నేహ, అబ్దుల్ సలీం, విజయకుమార్, సురేష్, స్వరూప, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో చెత్త బండిని నడిపించాలని ఎంపీడీఓకు వినతి

వెల్దండ, ఆగస్టు 05 ప్రభాతవార్త: వెల్దండ మండలంలోని కుప్పగండ్ల గ్రామంలో గ్రామ పంచాయతీ నుండి నడిపి చెత్త బండి ట్రాక్టర్‌ను గత కొన్ని రోజుల నుండి నడిపించక పోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇంచార్జ్ ఎంపీడీఓ లక్ష్మణ్‌కు సుబ్బయ్య గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా సుబ్బయ్య గౌడ్ మాట్లాడుతూ తడి, పొడి చెత్త సేకరణ నిలిపివేయడంతో ప్రజలు తీవఇబ్బందులు పడుతున్నారని, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వెంటనే ఇంటింటికి తిరిగి చెత్త సేకరణను చేపట్టాలని కోరారు. వినతిపత్రం ఇచ్చినవారిలో గ్రామస్తులు చంద్రశేఖర్, కిష్టయ్య, చెన్నయ్య తదితరులు ఉన్నారు.

ముర్రుపాలు బిడ్డ ఆరోగ్యానికి సురక్షితం

కల్వకుర్తి, ఆగస్టు 05 ప్రభాతవార్త: జన్మించిన బిడ్డలకు 6 నెలల వరకు తల్లిపాలు తాగిస్తేనే బిడ్డల ఆరోగ్యం సురక్షితంగా ఉంటారని, పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, తప్పనిసరిగా పుట్టిన పిల్లలకు ముర్రుపాలు తాగించడం మరువకూడదని సీడీపీఓ భాగ్యమ్మ పేర్కొన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్ లోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.కల్వకుర్తి సీడీపీఓ భాగ్యమ్మ మాట్లాడుతూ బాలింతలు పుట్టిన బిడ్డల ఆరోగ్య రక్షణకై పౌష్టిక ఆహారం కలిగినగుడ్లు, ఆకుకూరలు ఆహారంగా తీసుకోవాలని ఆమె సూచించారు. గర్భవతులు పుట్టబోయే బిడ్డల కోసం ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనిచ్చేందుకు పోషక పదార్థాలు కలిగినఆహారాన్ని తీసుకోవాలనిఆమె సూచించారు.అంగన్వాడి టీచర్‌అలివేల పిల్లలతల్లులు పాల్గొన్నారు.

దేవాలయానికి విరాళం

వెల్దండ, ఆగస్టు 05 ప్రభాతవార్త: మండల కేంద్రంలో కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్ప దేవాలయ నిర్మ